17-01-2024 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

“మధురమైన పిల్లలూ - బాబాను ప్రేమగా స్మృతి చేస్తూ ఉండండి, శ్రీమతముపై సదా నడుస్తూ ఉండండి, చదువుపై పూర్తి ధ్యానమును ఉంచినట్లయితే మీకు అందరూ గౌరవమునిస్తారు”

ప్రశ్న:- అతీంద్రియ సుఖపు అనుభవము ఏ పిల్లలకు కలుగగలదు?

జవాబు:- 1- ఎవరైతే దేహీ-అభిమానులుగా ఉంటారో వారికి. దీని కొరకు, ఎవరితోనైనా మాట్లాడేటప్పుడు లేక అర్థం చేయించేటప్పుడు - నేను ఆత్మా సోదరునితో మాట్లాడుతున్నాను అని భావించండి. సోదర దృష్టిని పక్కా చేసుకున్నట్లయితే దేహీ-అభిమానులుగా అవుతూ ఉంటారు. 2- ఎవరికైతే, నేను భగవంతుని స్టూడెంట్ ను అన్న నషా ఉంటుందో వారికే అతీంద్రియ సుఖపు అనుభవము కలుగుతుంది.

పాట:- నా మనస్సు అనే ద్వారము వద్దకు ఎవరు వచ్చారు... (కౌన్ ఆయా మేరే మన్ కే ద్వారే...)

ఓం శాంతి. తండ్రి కూర్చొని పిల్లలకు అర్థం చేయిస్తారు. ఇంకే సంస్థలోనూ ఈ విధముగా తండ్రి పిల్లలకు అర్థం చేయిస్తారు అని అనరు. తప్పకుండా పిల్లలందరికీ తండ్రి ఒక్కరేనని, అందరూ సోదరులేనని పిల్లలకు తెలుసు. ఆ తండ్రి ద్వారా తప్పకుండా పిల్లలకు వారసత్వము లభిస్తుంది. ఇది సంగమమని, ఇందులో ముక్తి మరియు జీవన్ముక్తి లభిస్తాయని చక్రముపై కూడా మీరు బాగా అర్థం చేయించవచ్చు. పిల్లలైన మీరు జీవన్ముక్తిలోకి వెళ్తే మిగిలినవారంతా ముక్తిలోకి వెళ్తారు. సద్గతిదాత, ముక్తిప్రదాత, మార్గదర్శకుడు అని వారినే అనడం జరుగుతుంది. రావణరాజ్యంలో లెక్కలేనంతమంది మనుష్యులు ఉన్నారు. రామరాజ్యంలో ఒక్క ఆది సనాతన దేవీ-దేవతా ధర్మమే ఉండేది. వారిని ఆర్యులు అని, మరియు వీరిని అనార్యులు అని అంటారు. ఆర్యులు అని బాగుపడినవారిని, అనార్యులు అని బాగుపడనివారిని పిలవడం జరుగుతుంది. బాగుపడినవారి నుండి పాడైపోయినవారిగా ఎలా తయారయ్యారు అన్నదాని అర్థము గురించి కూడా ఎవరికీ తెలియదు. ఆర్య అనేది ధర్మమేమీ కాదు. ఈ దేవతలే బాగుపడినవారిగా ఉండేవారు, మళ్ళీ 84 జన్మల తర్వాత పాడైపోయినవారిగా అయిపోతారు. ఎవరైతే ఉన్నతోన్నతులుగా, పూజ్యులుగా ఉండేవారో, వారే పూజారులుగా అయ్యారు. హం సో యొక్క అర్థాన్ని కూడా తండ్రే అర్థం చేయిస్తారు. మెట్ల వరుస చిత్రము ద్వారా అర్థం చేయించడం చాలా మంచిది. ఆత్మయే పరమాత్మ, పరమాత్మయే ఆత్మ అని కాదు. అలా కాదు, ఇది విరాట నాటకము. మనమే ఒకప్పుడు పూజ్యులుగా ఉండేవారమని, తర్వాత పూజారులుగా అయ్యామని అనగా మనమే దేవతలుగా ఉండేవారమని, తర్వాత క్షత్రియులుగా అయ్యామని మీకు తెలుసు. మెట్లు అయితే తప్పకుండా దిగుతారు కదా. 84 జన్మలను ఎవరు తీసుకుంటారు అంటూ ఈ లెక్క కూడా ఉంది. తండ్రి అంటారు, మీకు మీ జన్మల గురించి తెలియదు, నేను తెలియజేస్తాను. ఇది ఒక చక్రము, ఇందులో మనమే దేవతలుగా, క్షత్రియులుగా మొదలైనవారిగా అవుతాము. 21 జన్మలు ఎంతో ప్రసిద్ధమైనవి. మనుష్యులకైతే ఈ విషయాల గురించి తెలియవు, తమోప్రధానులుగా ఉన్నారు. ఇప్పుడు పిల్లలైన మీకే మొత్తం జ్ఞానమంతా లభిస్తుంది, కానీ కష్టం మీద ఎవరో అర్థం చేసుకుంటారు. అందుకే అంటారు, కోట్లల్లో ఏ ఒక్కరో వచ్చి జ్ఞానాన్ని తీసుకుంటారు మరియు దేవతా ధర్మం వారిగా అవుతారు, ఇందులో ఆశ్చర్యపోకూడదు. చక్రముపై అర్థం చేయించడం సహజము. అది సత్యయుగము, ఇది కలియుగము... ఎందుకంటే సత్యయుగములో చాలా కొద్దిమందే ఉంటారు. వృక్షము చిన్నగా అవుతూ ఉంటుంది, మళ్ళీ వృద్ధి చెందుతూ ఉంటుంది. ఈ వృక్షము గురించి ఎవ్వరికీ తెలియదు మరియు బ్రహ్మ విషయాన్ని కూడా కష్టం మీద అర్థం చేసుకుంటారు. బ్రహ్మముఖవంశావళి బ్రాహ్మణులైతే తప్పకుండా కావాలి కదా! అని చెప్పండి. వీరు దత్తత తీసుకోబడిన పిల్లలు. ఆ బ్రాహ్మణులు కుఖవంశావళి, ఈ బ్రాహ్మణులు ముఖవంశావళి. ఇది పరాయి రావణరాజ్యం. తండ్రి వచ్చి రామరాజ్యాన్ని స్థాపన చేయవలసి ఉంటుంది, కావున ఎవరో ఒకరిలోకి ప్రవేశిస్తారు కదా. చూడండి - ఇతను ఈ వృక్షములో పూర్తిగా చివరిలో నిలబడి ఉన్నారు, ఇది ఇతని శిథిలావస్థ. తండ్రి అంటారు, నేను అనేక జన్మల అంతిమ జన్మలో ప్రవేశిస్తాను, ఇది అంతిమ 84 వ జన్మ. తపస్య చేస్తున్నారు. మనము ఇతడిని భగవంతుడు అని అనము. ప్రపంచములోని వారైతే భగవంతుడిని సర్వవ్యాపి అని, రాయి రప్పల్లో ఉన్నారని అనేసారు, అందుకే స్వయం కూడా పూర్తిగా రాయిలా తయారైపోయారు. దేవతల విషయమే అతీతమైనది. ఇప్పుడు మీరు చదువుకుని ఈ పదవిని పొందుతారు, ఇది ఎంత ఉన్నతమైన చదువు. ఈ దేవతలను భగవాన్, భగవతి అని కూడా అంటారు ఎందుకంటే వారు పవిత్రముగా ఉన్నారు మరియు స్వయం భగవంతుని ద్వారానే ఈ ధర్మము యొక్క స్థాపన జరిగింది. కావున తప్పకుండా భగవాన్, భగవతీలు ఉండాలి. కానీ వారిని మహారాజు, మహారాణి అని అంటారు. ఇకపోతే

లక్ష్మీ-నారాయణులను భగవతీ, భగవాన్ అని అనడం కూడా అంధశ్రద్ధయే ఎందుకంటే భగవంతుడైతే ఒక్కరే కదా. మీరు శివుడు మరియు శంకరుడిని కూడా వేర్వేరని చెప్తారు. దీని వలన వాళ్ళు - వీరు దేవతలను కూడా ఎగురగొట్టేస్తారు అని అంటారు. మీ బుద్ధిలోనైతే మొత్తం చక్రమంతా ఉంది. కానీ ఎవరైతే మహారథులో, వారే బాగా అర్థం చేయించగలుగుతారు. విన్నా కానీ బుద్ధిలో నిలవనివారు ఎంతోమంది ఉన్నారు, మరి వారేమవుతారు? పైసకు కొరగాని దాస-దాసీలుగా అవుతారు. ముమ్ముందు మీకు సాక్షాత్కారాలు అవుతాయి కానీ ఆ సమయంలో ఏమీ చేయలేరు. సమయం పూర్తయిపోయాక ఇక ఏం చేయగలుగుతారు, అందుకే బాబా అప్రమత్తం చేస్తూ ఉంటారు. కానీ అందరూ పైకి ఎక్కిపోవడమనేది జరుగదు. పాత్ర శుభ్రముగా లేదు, బుద్ధిలో చెత్త అంతా నిండి ఉంది. ఇందులో పురుషార్థము చాలా బాగా ఉండాలి. చిత్రాలపై అర్థం చేయించే అభ్యాసమును ఎంతగానో చేయాలి. లేదంటే చివరిలో పశ్చాత్తాపపడవలసి ఉంటుంది. ఆత్మకు ఇక్కడ ఈ భోజనం లభిస్తోంది. ఇవి అందరికీ అర్థం చేయించవలసిన విషయాలు. భయపడవలసిన విషయమేమీ లేదు. పెద్ద-పెద్ద స్థానాలలో ప్రదర్శిని, మ్యూజియం మొదలైనవి ఉండడం ద్వారా పేరు ప్రఖ్యాతమవుతుంది. బాబా అన్నారు - అందరితోటి అభిప్రాయాలు వ్రాయించుకోండి, వాటిని కూడా ముద్రించాలి. పిల్లలు ఎంతో సేవను చేయాలి. వీరు అర్థం చేసుకుంటారా లేదా అంటూ ఇందులో బాగా పరిశీలించవలసి ఉంటుంది కూడా. ఇది కొత్త ప్రపంచము, అది పాత ప్రపంచము. ఇది ఎవరైనా అర్థం చేసుకోగలరు కానీ కేవలం సమయాన్ని ఎక్కువ చేసేసారు, దాని వలన మనుష్యులు తికమకచెందియున్నారు. మొట్టమొదట తండ్రి పరిచయాన్ని ఇవ్వాలి. ఎవరైతే దేహీ-అభిమానులుగా ఉంటారో, వారికే అతీంద్రియ సుఖము ఉండగలదు. కేవలం భాషణ ద్వారా పని జరుగదు. భాషణ ఇచ్చేటప్పుడు కూడా ఆత్మా సోదరుడినైన నేను నా సోదర ఆత్మకు అర్థం చేయిస్తున్నాను అని భావించాలి. ఆత్మాభిమానులుగా అవ్వాలి, ఇందులో ఎంతగానో శ్రమించాలి కానీ పిల్లలు ఘడియ, ఘడియ మర్చిపోతారు. తండ్రే వచ్చి పిల్లలకు అర్థం చేయిస్తారు. ఆత్మ, పరమాత్మ ఎంతో కాలంగా దూరముగా ఉన్నారు... అన్న గాయనము కూడా ఉంది. దీని అర్థాన్ని కూడా మీరే తెలుసుకోగలరు. మహారథులు ఎవరైతే ఉన్నారో, వారు స్వయాన్ని ఆత్మగా భావిస్తూ తండ్రిని స్మృతి చేసే అభ్యాసమును ఎంతగానో చేయాలి, అప్పుడే కదా స్వయాన్ని శక్తిశాలిగా భావించగలరు. ఎవరైతే స్వయాన్ని ఆత్మగా భావించనే భావించరో, వారేమి ధారణ చేస్తారు. స్మృతి ద్వారానే మీలో పదును నిండుతుంది. జ్ఞానాన్ని బలము అని అనరు. యోగబలము అని అంటారు. యోగబలము ద్వారానే మీరు విశ్వాధిపతులుగా అవుతారు. ఇప్పుడు మీరు అనేకులను మీ సమానముగా తయారుచేయాలి. ఎప్పటివరకైతే అనేకులను మీ సమానముగా తయారుచేయరో, అప్పటివరకూ వినాశనం జరుగదు. పెద్ద యుద్ధము ప్రారంభమైనా కానీ మళ్ళీ ఆగిపోతూ ఉంటుంది. ఇప్పుడైతే అనేకుల వద్ద బాంబులు ఉన్నాయి, కానీ ఇవి అలా ఉంచుకునే వస్తువులేమీ కావు. పాత ప్రపంచ వినాశనము మరియు ఒక్క ఆది సనాతన ధర్మ స్థాపన తప్పకుండా జరుగనున్నది. కొద్ది సమయం తరువాత అందరూ - తప్పకుండా ఇది ఆ మహాభారీ యుద్ధమే అని అంటారు. భగవంతుడు కూడా తప్పకుండా ఉన్నారు. ఎప్పుడైతే మీ వద్దకు చాలా మంది వస్తారో, అప్పుడు ఇక అందరూ అంగీకరించడం మొదలుపెడతారు. వీరు ఎంతగానో వృద్ధి చెందుతూ ఉన్నారు, వీరిలో ఎంతో శక్తి ఉంది అని మీ గురించి అంటారు. మీరు ఎంతగా స్మృతిలో ఉంటారో అంతగా మీలో శక్తి నిండుతుంది. తండ్రి స్మృతి ద్వారానే మీరు ఇతరులకు ప్రకాశాన్ని ఇస్తారు. ఈ దాదా (బ్రహ్మ) కూడా అంటారు, నా కన్నా ఈ పిల్లలు చాలా మంచి సేవను చేస్తున్నారు. ఇప్పుడు ఇంకాస్త ఆలస్యము ఉంది. యోగములో యథార్థ రీతిగా ఎవ్వరూ ఉండలేరు. నేను యోగములో తక్కువగా ఉంటున్నాను, అందుకే బాణము సరిగ్గా తగలడం లేదు అని స్వయం కూడా ఫీల్ అవుతారు. భగవంతుడు కుమారీలలో జ్ఞాన బాణాలను నింపుతారు. మీరు ప్రజాపిత బ్రహ్మాకుమారులు, కుమారీలు కదా. వీరు బ్రహ్మ. మీరు దత్తత తీసుకోబడిన పిల్లలు. రచయిత అయితే ఒక్కరే, మిగిలినవారంతా చదువుకుంటున్నారు. అందులో ఈ బ్రహ్మ కూడా వచ్చేసారు. కావున వీరు రచన అయినట్లు కదా. మీరు దేవతలుగా అవ్వనున్నారు. దైవీ గుణాలను ధారణ చేస్తున్నారు. కొన్నిచోట్ల రెండు చక్రాలూ కలిసి నడవలేవు, ఇసుక మీద నిల్చున్నట్లుగా ఉంటారు. బాబా పేర్లు తీసుకోరు. కానీ తండ్రి నిజమే చెప్తున్నారు అని అర్థం చేసుకోవాలి. పిల్లలు కూడా, ఎవరికైతే ఒకరితో ఒకరికి పని ఉంటుందో వారు, పరస్పరం ఒకరి స్వభావాలను ఒకరు తెలుసుకోగలరు.

మేమే శిరోకిరీటాలుగా ఉండేవారము, ఇప్పుడు మళ్ళీ ఆ విధముగా తయారవుతాము అని పిల్లలు భావిస్తారు. మొదట మీరు ఎవరికైనా అర్థం చేయించినప్పుడు వారు ఒప్పుకోవడానికి సిద్ధమవ్వరు, ఆ తరవాత మెల్లమెల్లగా అర్థం చేసుకుంటారు, ఇందులో బుద్ధి ఎంతగానో కావాలి. ఆత్మలో బుద్ధి ఉంది. ఆత్మ సత్ చిత్ ఆనంద స్వరూపము. ఇప్పుడు పిల్లలైన మిమ్మల్ని దేహీ-అభిమానులుగా తయారుచేయడం జరుగుతుంది. ఎప్పటివరకైతే తండ్రి రారో అప్పటివరకూ ఎవ్వరూ దేహీ-అభిమానులుగా అవ్వలేరు. ఇప్పుడు తండ్రి ఆత్మాభిమానీ భవ అని చెప్తున్నారు. నన్నొక్కరినే స్మృతి

చేసినట్లయితే నా ద్వారా శక్తి లభిస్తుంది. ఈ ధర్మం చాలా శక్తివంతమైనది. మొత్తం విశ్వమంతటి పైనా రాజ్యం చేస్తారు, ఇదేమైనా తక్కువ విషయమా? తండ్రితో యోగాన్ని జోడించడం ద్వారా మీకు శక్తి లభిస్తుంది. ఇది కొత్త విషయము, దీనిని బాగా అర్థం చేయించవలసి ఉంటుంది. ఆత్మల యొక్క అనంతమైన తండ్రి వారే. వారే కొత్త ప్రపంచ రచయిత. కావున శివుడు వచ్చి ఏమి చేస్తారు అంటూ వారి కర్తవ్యము గురించి అర్థం చేయించండి. శ్రీకృష్ణ జయంతి మరియు శివ జయంతి, ఇరువురిది జరుపుతారు. ఇప్పుడు వీరిరువురిలో పెద్ద ఎవరు? ఉన్నతోన్నతమైనవారు నిరాకారుడు. వారు ఏమి చేసిన కారణముగా శివ జయంతిని జరుపడం జరుగుతుంది, అలాగే కృష్ణుడు ఏమి చేసారు? పరమపిత పరమాత్మ సాధారణ వృద్ధ తనువులోకి వచ్చి స్థాపన చేస్తారని వ్రాయబడి ఉంది. అనేక రకాల మతమతాంతరాలు ఉన్నాయి. శ్రీమతమైతే ఒక్కటే, దాని ద్వారా మీరు శ్రేష్ఠముగా అవుతారు. మానవ మతము ద్వారా శ్రేష్ఠముగా ఎలా అవ్వగలరు. ఈ ఈశ్వరీయ మతము మీకు ఒక్క సారే సంగమములో లభిస్తుంది. దేవతలైతే మతమును ఇవ్వరు. మనుష్యుల నుండి దేవతలుగా అవుతారు, ఇక అంతే. అక్కడ గురువులు మొదలైనవారిని కూడా ఆశ్రయించరు. ఇక్కడ మనుష్యులు గురువు మతమును తీసుకుంటారు. మేము రాజయోగులము అని యుక్తిగా అర్థం చేయించాలి. హఠయోగులు ఎప్పుడూ రాజయోగాన్ని నేర్పించలేరు. వారు నివృత్తిమార్గానికి చెందినవారు. తీర్థయాత్రలకు ప్రవృత్తిమార్గం వారే వెళ్ళవలసి ఉంటుంది.

పిల్లలైన మీరు ఏ విషయములోనూ తికమకపడకూడదు. ఈ డ్రామా తయారై-తయారుచేయబడినది, ఇది రిపీట్ అవుతూ ఉంటుంది. మీ సేవ కూడా కల్పపూర్వము వలె జరుగుతుంది. డ్రామాయే మీ చేత పురుషార్థము చేయిస్తుంది. అది కూడా మీరు కల్పపూర్వము వలె చేస్తారు. పురుషార్థుల నడవడిక ద్వారా మీరు అర్థం చేసుకోగలరు, అందుకే ప్రదర్శినీలో గ్రూపును చూసి వారి అనుసారంగా గైడ్ ను ఇవ్వడం జరుగుతుంది, తద్వారా బాగా అర్థం చేయించగలుగుతారు. చదివించే తండ్రికైతే బాగా తెలుసు. ఎంతటి విశాలమైన, అనంతమైన బుద్ధిని తయారుచేస్తారు. మీకు నషా ఉండాలి - మేము ఎవరి పిల్లలము, భగవంతుడు మమ్మల్ని చదివిస్తున్నారు. ఎవరైనా చదువుకోలేకపోతే పారిపోతారు. అప్పుడు అతడు నా కొడుకు కాదు అని భగవంతుడు కూడా భావిస్తారు. మీరు గమనిస్తారు - భగవంతుని పిల్లలు ఎవరైతే ఒకప్పుడు చదువుకునేవారో, వారు మళ్ళీ పారిపోయారు, ఆ తరువాత మళ్ళీ కొంత అర్థం అయితే మళ్ళీ చదువుకోవడం మొదలుపెట్టారు, అప్పుడు యోగములో బాగా ఉన్నట్లయితే ఉన్నత పదవిని పొందగలుగుతారు. ఇటువంటి స్కూలును వదిలేసి మేము నిజంగా ఎంతో సమయాన్ని వృథా చేసాము, ఇప్పుడు మాత్రం తప్పకుండా తండ్రి నుండి వారసత్వాన్ని తీసుకుంటాము అని భావిస్తారు. తండ్రిని స్మృతి చేస్తూ, చేస్తూ లేక బాబా, బాబా అని అంటూ రోమాలు నిక్కబొడుచుకోవాలి. బాబా మనకు ఉన్నత పదవిని ప్రాప్తింపజేస్తారు. మనమెంత భాగ్యశాలులము. ఘడియ-ఘడియ బాబా స్మృతి ఉండాలి, వారి డైరెక్షన్ల అనుసారముగా నడుస్తూ ఉన్నట్లయితే చాలా ఉన్నతి జరుగగలదు. అప్పుడు వారికి అందరూ ఎంతో గౌరవాన్ని ఇస్తారు. బాబా అంటారు - చదువుకున్నవారి ముందు చదువుకోనివారు సేవకులవుతారు. దేహాభిమానం కలవారికి దైవీ గుణాల ధారణ జరుగదు. మీ ముఖము ఫస్ట్ క్లాస్ ఉండాలి. భగవంతుడు ఎవరినైతే చదివిస్తున్నారో, అతీంద్రియ సుఖము గురించి వారిని అడిగి తెలుసుకోండి అని అంటారు. చదువుపై ఎంతటి ధ్యానమును ఉంచాలి మరియు శ్రీమతముపై ఎంతగా నడుచుకోవాలి. మీ యోగ శక్తి ద్వారా విశ్వము కూడా పవిత్రముగా అవుతుంది. మీరు యోగముతో విశ్వాన్ని పవిత్రముగా తయారుచేస్తారు. ఇది అద్భుతము. గోవర్ధన పర్వతాన్ని వేలుతో ఎత్తాలి. ఈ ఛీ-ఛీ ప్రపంచాన్ని ఎవరైతే పవిత్రముగా తయారుచేసారో, ఇది వారి స్మృతిచిహ్నమే. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. సత్య జ్ఞానాన్ని బుద్ధిలో ధారణ చేయడానికి బుద్ధి రూపీ పాత్రను శుభ్రంగా, స్వచ్ఛముగా చేసుకోవాలి. వ్యర్థమైన విషయాలను బుద్ధి నుండి తొలగించివేయాలి.

2. దైవీ గుణాల ధారణ మరియు చదువుపై పూర్తి ధ్యానమును ఉంచుతూ అతీంద్రియ సుఖాన్ని అనుభవం చేయాలి. మేము భగవంతుని పిల్లలము, వారే మమ్మల్ని చదివిస్తున్నారు అని సదా ఇదే నషాలో ఉండాలి.

వరదానము:- నిశ్చయమనే పునాది ద్వారా సంపూర్ణత వరకు చేరుకునే నిశ్చయబుద్ధి, నిశ్చింత భవ

నిశ్చయము ఈ బ్రాహ్మణ జీవితపు సంపన్నతకు పునాది మరియు ఈ పునాది దృఢంగా ఉన్నట్లయితే సహజముగా మరియు తీవ్రగతితో సంపూర్ణత వరకు చేరుకోవటము నిశ్చితము. ఎవరైతే యథార్థమైన నిశ్చయబుద్ధి కలవారో వారు సదా నిశ్చింతులుగా ఉంటారు. యథార్థ నిశ్చయమనగా తమ ఆత్మ స్వరూపాన్ని తెలుసుకోవటము, స్వీకరించటము మరియు దాని అనుసారముగా నడవటము మరియు తండ్రి ఎవరో, ఎలాంటివారో, ఏ రూపములో పాత్రను అభినయిస్తున్నారో, దానిని యథార్థముగా తెలుసుకోవటము. అటువంటి నిశ్చయబుద్ధి కలవారు విజయులుగా అవుతారు.

స్లోగన్:- తమ సమయాన్ని, సుఖాన్ని, ప్రాప్తి కోరికను సర్వుల కొరకు దానము చేసేవారే మహాదానులు.

అవ్యక్త సైలెన్స్ ద్వారా డబుల్ లైట్ ఫరిశ్తా స్థితిని అనుభవము చెయ్యండి

ప్రారంభంలో అభ్యాసము చేసేవారు కదా - నడుస్తూ ఉండేవారు కానీ స్థితి ఎలా ఉండేదంటే ఇతరులు ఏదో ప్రకాశము వెళ్తూ ఉంది అన్నట్లుగా భావించేవారు, వారికి శరీరము కనిపించేది కాదు, ఈ అభ్యాసముతోనే అన్ని రకాల పరీక్షలలో పాస్ అయ్యారు. ఇప్పుడు చాలా చెడు సమయం రానున్నది కావున డబుల్ లైట్గా ఉండే అభ్యాసాన్ని పెంచండి. ఇతరులకు ఎల్లప్పుడూ మీ ప్రకాశ రూపమే కనిపించాలి - ఇదే రక్షణ. లోపలికి రావాలి మరియు ప్రకాశముతో కూడుకున్న కోటను చూడాలి.